COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

తేది : 3 ఏప్రిల్, 2021,
విజయవాడ.

**తెలుగుదేశం ఎన్నికల బహిష్కరణ దురదృష్టకరం**
**ప్రజాతంత్ర, లౌకిక శక్తుల ఐక్యతకై సిపిఐ(యం) విజ్ఞప్తి**

మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను బహిష్కరించాలని ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం తీసుకున్న నిర్ణయం దురదృష్టకరం. ఈ నిర్ణయం ప్రజాస్వామిక శక్తులను నిరాశపరుస్తుంది. తెలుగుదేశం శ్రేణుల్ని గందరగోళంలో పడేసింది. ఈ గందరగోళ పరిస్థితులను ఉపయోగించుకొని బలపడాలని బిజెపి ప్రయత్నిస్తున్నది.

బిజెపి మన రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది. వ్యవసాయ, కార్మిక చట్టాలతో దేశాన్ని అధోగతి పాల్జేసింది. ఇలాంటి బిజెపి రాష్ట్రంలో మత విద్వేషాలు సృష్టించి బలపడాలనుకుంటోంది. ప్రజాతంత్ర, లౌకిక శక్తులు అప్రమత్తంగా ఉండి ఐక్యంగా బిజెపి దుష్ట పథకాలను ఎదుర్కోవాలని సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక రాజకీయ పార్టీల సమావేశం జరపడం పట్ల ఎస్.ఈ.సి.కి సిపిఐ(యం) తన నిరసన వ్యక్తం చేసింది. ఎం.పి.టి.సి., జడ్.పి.టి.సి. ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన దౌర్జన్యాలను అధికార దుర్వినియోగాన్ని కూడా సిపిఐ(యం) ఖండించింది. అలాంటి చోట్ల తిరిగి ఎన్నికలు పెట్టాలని ఆనాడే సిపిఐ(యం) డిమాండ్ చేసింది.

ఈ ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా వామపక్ష పార్టీలను గెలిపించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి